ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
14-12-2024
శనివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 97 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

# అల్లు అర్జున్ అరెస్ట్




- పోలీసుల తీరుపై అల్లు అర్జున్ అసహనం..
- అరెస్టుకు ముందు హైడ్రామా..
- 14 రోజుల రిమాండ్
- చట్టం ముందు అందరూ సమానమే: సిఎం రేవంత్ రెడ్డి
- అల్లు అర్జున్ అరెస్ట్ పైన కేటీఆర్ స్పందన
- పుష్ప రాజ్ కు బిగ్ రిలీఫ్.. బన్నీకి బెయిల్

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 13 :**

హీరో అల్లు అర్జున్ అరెస్ట్ అయ్యారు. పుష్ప 2 సినిమా సక్సెస్‌తో ఇప్పుడు ఫుల్ జోష్‌లో ఉన్న అల్లు అర్జున్ పోలీసులు తీసుకెళ్లారు. సంధ్య థియేటర్లో జరిగిన తొక్కిసలాట ఘటన కారణంగానే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. 105, 118(1)r/w3(5) BNS యాక్ట్ కింద కేసు నమోదైంది. ఈనెల 4న సంధ్య థియేటర్ వద్ద పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా అల్లు అర్జున్ అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో అభిమానులు ఒక్కసారిగా ఎగబడ్డారు. దాంతో అక్కడ జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కొడుకు ఆసుపత్రి పాలయ్యాడు. ఈ ఘటనపై అల్లు అర్జున్ పై, సినిమా యూనిట్ పై, థియేటర్ యాజమాన్యంపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అలాగే తగిన సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోలేదని పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే విషయంలో గురువారం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. సంధ్య థియేటర్ ఘటనలో నమోదైన కేసును కొట్టేయాలని పిటీషన్ వేశారు అల్లు అర్జున్. చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసు కొట్టి వేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈలోగా పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. పుష్ప 2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవంతి అనే మహిళ చనిపోయింది. అయితే ఈ ఘటనపై స్పందించారు అల్లు అర్జున్. రేవతి ఫ్యామిలీకి అల్లు అర్జున్ సంతాపం తెలియజేశారు. తన తరపున బాధిత కుటుంబానికి 25లక్షలు అందిస్తానని చెప్పారాయన.

**నమోదైన సెక్షన్ల వివరాలు..**


105 సెక్షన్ నాన్‌బెయిలబుల్ కేసు. 105 సెక్షన్ కింద ఐదు నుంచి పదేళ్లు జైలు శిక్ష పడే అవకాశం. BNS 118 (1) కింద ఏడాది నుంచి పదేళ్ల పాటు జైలు శిక్ష పడే అవకాశం.

**పోలీసుల తీరుపై అల్లు అర్జున్ అసహనం..**

**అరెస్టుకు ముందు హైడ్రామా..**

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్ ను అరెస్ట్ చేశారు.. డిసెంబర్ నాలుగో తేదీన బెనిఫిట్ షో సందర్భంగా తొక్కిసలాట విషయం తెలిసిందే.. ఈ ఘటనలో రేవతి అనే మహిళ చనిపోయింది..

# దశ దిశ మార్చేందుకే..
# స్వర్ణాంధ్ర 2047




**ఆంధ్రప్రదేశ్ దశ దిశను మార్చేలా స్వర్ణాంధ్ర – 2047 విజన్‌ను ఆవిష్కరించామని.. ప్రపంచంలోని తెలుగు జాతిని ఉన్నత స్థానంలో నిలపడమే తన లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికి స్వర్ణాంధ్ర2047 విజన్‌తో బీజం పడిందని వివరించారు.**

**జయభేరి, విజయవాడ, డిసెంబర్ 13:**

అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తూ.. విజన్ డాక్యుమెంట్ తీసుకురావడం తమ అకుంఠిత దీక్షకు నిదర్శనమని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ మహాసంకల్పంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. చారిత్రక సమావేశానికి హాజరైన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని అన్నారు. 2047లో మనం వందేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు జరపుకుంటామని,




# రూ. 1800 కోట్లు తక్షణం
# విడుదల చేయండి

**రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కి విజ్ఞప్తి చేశారు. 9 జిల్లాలకు సంబంధించి 2019 నుంచి 2024 వరకు ఏటా రూ.450 కోట్ల చొప్పున గ్రాంటు విడుదలకు అంగీకరించిన అంశాన్ని వారి దృష్టికి తెచ్చిన ముఖ్యమంత్రి ఆ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు.**

- **కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కోరిన సీఎం రేవంత్**

**జయభేరి, న్యూఢిల్లీ :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీలతో కలిసి పార్లమెంట్ లో నిర్మలా సీతారామన్ ని వారి చాంబర్‌లో కలిసి రాష్ట్రానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు అంశాలపై వినతిపత్రాలను అందజేశారు. రాష్ట్ర పునర్విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్ భవన్, లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జ్యుడీషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల నిర్వహణను తెలంగాణ ప్రభుత్వమే భరించిన విషయాన్ని తెలియజేశారు. ఆయా సంస్థల విభజన పూర్తయ్యే వరకు నిర్వహణకు రూ.703.43 కోట్లను తెలంగాణ భరించిందని, అందులో ఆంధ్రప్రదేశ్ వాటా కింద రూ.408.49 కోట్లను తెలంగాణకు చెల్లించాల్సి ఉందని చెప్పారు. ఆ మొత్తం చెల్లించడానికి ఆంధ్రప్రదేశ్ సమ్మతి తెలిపినప్పటికీ ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. ఆ విషయంలో కేంద్ర హోం శాఖ సైతం ఆ ఏపీకి లేఖలు రాసినట్టు గుర్తుచేశారు. వడ్డీతో సహా ఆ మొత్తం తెలంగాణకు చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని సీఎం కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి

## కాలం చెల్లిన వాహనాలపై దృష్టి

**జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 13:**

వస్తువుకైనా.., వాహనానికైనా.., చివరికి మనిషికైనా ఎక్స్‌పైరీ డేట్ ఉంటుంది కదా.. సరే మనిషిని పక్కన పెడితే వాహనాల ఎక్స్‌పైరీ డేట్ ఎప్పుడో ఎందుకో తెలుసా.. ఆ తర్వాత కూడా వాడితే ఏమవుతుందో తెలిస్తే వెంటనే వాటిని విడిచిపెడతారు. అయితే గతంలో అయితే అలానే జరిగేది. కానీ ఇప్పుడు అలా కాదు. వీటిని తిరిగి ఇచ్చి మరో బైక్ పై రాయితీలను పొందవచ్చు. కాలం చెల్లిన వాహనాలపై ఆర్టీఏ స్పెషల్ ఫోకస్ పెట్టింది. షోరూం నుంచి బయటకు వచ్చిన తర్వాత 15 ఏండ్లు పూర్తయిన వాహనాలను

...మిగతాది 2 లో



## నుంచి అసెంబ్లీకి కేసీఆర్..?

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 13:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు తిరిగి డిసెంబర్ 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఏడాది పాలనపై రేవంత్ సర్కార్ సంతృప్తిని వ్యక్తం చేస్తుండగా... మరోవైపు బీఆర్ఎస్ అస్త్రాలను సిద్ధం చేస్తోంది. హామీల అమల్లో విఫలమైందంటూ విమర్శలు చేస్తోంది. అయితే ఈసారి కేసీఆర్ రాకపై ఆసక్తి నెలకొంది.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమై వాయిదా పడిన సంగతి తెలిసిందే. తిరిగి ఈనెల 16వ తేదీన నుంచి శాసనసభ,

...మిగతాది 2 లో



## భారీగా పెరుగుతున్న మస్క్ ఆదాయం

**జయభేరి, న్యూయార్క్, డిసెంబర్ 14:**

ఎలోన్ మస్క్ 400 బిలియన్ డాలర్ల మొత్తం సంపదను కలిగి ఉన్నటువంటి ప్రపంచంలోని మొదటి వ్యక్తిగా నిలిచాడు. ఇప్పటి వరకు ఎవరూ ఇలాంటి చరిత్ర సృష్టించలేదు. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. స్పేస్ ఎక్స్ వ్యాపార విక్రయాల కారణంగా.. ఎలాన్ మస్క్ నికర విలువలో 50 బిలియన్ డాలర్లు అనూహ్యంగా పెరిగాయి. తన కంపెనీ టెస్లా షేర్లలో భారీ పెరుగుదల తర్వాత మస్క్ సంపద ఊహించని విధంగా పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఎలోన్ మస్క్ నికర విలువ బుధవారం ఒక్క రోజే 62 బిలియన్ డాలర్లు పెరిగింది. మొత్తం నికర విలువ 447 బిలియన్ డాలర్లకు చేరుకుంది. విశేషమేమిటంటే,

...మిగతాది 2 లో



మొదటిపేజీ తరువాయి

## తక్షణం విడుదల చేయండి

ఏపీ, తెలంగాణల మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుంచి రూ.2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్షంగా ఆదేశాలు ఇచ్చిందని, ఆ విషయంపైమరోసారిసమీక్షించిసరైననిర్ణయంతీసుకోవాలనిసీఎంకోరారు. 2014, 15లోకేంద్రప్రాయోజితపథకాలకుసంబంధించిననిధులనుకేంద్రంకేవలంఏపీకి మాత్రమే కేటాయించిందని గుర్తుచేశారు. జనాభా ప్రాతిపదికన ఆ మొత్తంలో ఏపీ నుంచితెలంగాణకురూ.495.20కోట్లుసర్దుబాటుచేయాల్సిఉందని,నిధులుఇప్పించేలా ఆ విషయంలో జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు.

## స్వర్ణాంధ్ర 2047

ఆ నాటికి భారతదేశం అగ్రదేశంగా మారాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ 2047ను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని చంద్రబాబు వివరించారు. ఇందులో భాగంగా రాష్ట్రం కూడా ఒక స్పష్టమైన లక్ష్యంతో స్వర్ణాంధ్ర2047ను విజన్ డాక్యుమెంట్ రూపొందించుకుందని వ్యాఖ్యానించారు. 'పది సూత్రాల వృద్ధి సోపానాలతో విలువైన విజన్ సాక్షాత్కరించింది. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యంమానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతువ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తిఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాల్లో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశల్లో సమగ్ర సాంకేతికత మార్గదర్శక సూత్రాల నవపథం ఆవిష్కృతమైంది' అని చంద్రబాబు వివరించారు. 'నేను 1978 నుంచి అనేక ఎన్నికల్లో పోటీచేశాను. కానీ, 93 శాతం సక్సెస్ రేటు, 57 శాతం ఓటు బదిలీని 2024 ఎన్నికల్లో మాత్రమే చూశా. పవన్ కళ్యాణ్ వంటి మంచి మిత్రుడు ఉండటం చాలా సంతోషంగా ఉంది. పాలన చేపట్టాక చూస్తుంటే మా ఊహలకన్న ఎక్కువ విధ్వంసం జరిగిందని తెలిసింది. గాడితప్పిన పరిపాలనను చక్కదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. ప్రస్తుతం మన రాష్ట్రంలో తలసరి ఆదాయం మూడువేల డాలర్లకంటే తక్కువగా ఉంది. 2047 నాటికి తలసరి ఆదాయాన్ని 42 వేల డాలర్లుకు చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ ప్రాంతానికి వెళ్లినప్పుడల్లా మేమందరం రాళ్లు మాత్రమే చూశాం. మీరు మాత్రం అందులో ఒక విజన్ చూశారని పవన్ కళ్యాణ్ ఎప్పుడూ అంటుంటారు. ఆ రోజు అక్కడ ఒక సింగపూర్‌ను, దుబాయ్‌ను చూశా. న్యూయార్క్ వంటి నగరాన్ని ఎందుకు అభివృద్ధి చేయకూడదనే ఆలోచన చేసి, ముందుకెళ్లాను. ఆనాడు చేసిన విజన్, పునాది కారణంగా హైదరాబాద్ నగరం, తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఎక్కువ తలసరి ఆదాయం సంపాదించే రాష్ట్రంగా తయారైందని చెప్పడానికి గర్వంగా ఉంది' అని చంద్రబాబు చెప్పారు. 'మన దగ్గర మెరికల్లాంటి యువత ఉన్నారు. తిరుగులేని మానవవనరులు, సహజ వనరులు, నదులు, సముద్రతీరం ఉన్నాయి. వీటన్నింటినీ సక్రమంగా ఉపయోగించుకుంటే ఏదైనా సాధ్యమే. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీ ఉండాలనే లక్ష్యంతో పది సూత్రాలతో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాం. సమాజమే దేవాలయం.. పేదలే దేవుళ్లు అని చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్.. ఆ స్ఫూర్తితోనే నేడు జీరో పావర్టీ కోసం సంకల్పించాం' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## నుంచి అసెంబ్లీకి కేసీఆర్..?

మండలి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ఏడాది పూర్తి చేసుకుంది. డిసెంబర్ 9వ తేదీ నాటికి రేవంత్ సర్కార్ ఏడాదా పాలన పూర్తి అయింది. కీలకమైన హామీలను అమలు చేస్తూ... ప్రజా పాలనకు అద్దం పట్టేలా పాలన సాగిందని ప్రభుత్వంలోని మంత్రులు, నేతలు చెప్పుకొస్తున్నారు.కాంగ్రెస్ ఏడాది పాలన వేళ ప్రజాపాలన విజయోత్సవాలను కూడా నిర్వహించారు. తొమ్మిదిరోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ వేడుకలు జరిగాయి. 9వ తేదీ సెక్రటేరియట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. రుణమాఫీతో పాటు ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ వంటి హామీలను అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మరోవైపు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగా... తెలంగాణ తల్లి విగ్రహంపై సీఎం ప్రకటన చేశారు. ఆ తర్వాత సభను 16వ తేదీకి వాయిదా వేశారు. గత సమావేశాల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వాదోపవాదనలు కొనసాగాయి. ఓవైపు సీఎం రేవంత్ సహా మంత్రులంతా... బీఆర్ఎస్ పాలను ప్రస్తావిస్తూ విమర్శలు, ప్రశ్నాస్త్రాలను సంధించారు. అంతే ధీటుగా బీఆర్ఎస్ వైపు నుంచి కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డి వంటి నేతలు... సమాధానాలు, ప్రశ్నలు సంధించారు. గత బడ్జెట్ సమావేశాల సందర్భంగా... ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పటికీ సభలో మాట్లాడలేదు. మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.... బడ్జెట్ లోని లోపాలను ఎత్తి చూపారు. కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. అసెంబ్లీ సమావేశాలు ఉండటంతో ఈసారి కేసీఆర్ వస్తారా..? లేదా..? అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్... ఈ ఏడాది కాలంలో అసెంబ్లీ వేదికగా మాట్లాడలేదు. బడ్జెట్ సందర్భంగా కేవలం హాజరయ్యారు. ఆరోగ్య పరిస్థితుల కారణంగా ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం కూడా స్పీకర్ ఛాంబర్ లోనే చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలోని వైఫల్యాలను సభ వేదికగా ఎత్తి చూపాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇటీవలే కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. లగచర్ల భూముల అంశం, రుణమాఫీ, రైతు భరోసా, మూసీ సుందరీకరణ, హైడ్రా కూల్చివేతలు, తెలంగాణ తల్లి విగ్రహ మార్పు, గురుకులాల్లో పరిస్థితుల వంటి పలు కీలక అంశాలపై సర్కార్ ప్రశ్నించేలా సిద్ధమవ్వతున్నారు.

## కాలం చెల్లిన వాహనాలపై దృష్టి

కాలం చెల్లిన వాహనాలుగా పరిగణిస్తారు. వీటిని స్వచ్ఛందంగా స్క్రాపింగ్ చేసుకుంటే రాయితీలు వస్తాయి. ఈ విషయంపై ఇటీవల అధికారులు ఆర్టీఏ కార్యాలయాలతో పాటు ప్రధాన కూడళ్లలో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. కాలం చెల్లిన వాహనాలపై ఆర్టీఏ ప్రత్యేక దృష్టి పెట్టింది. 15 ఏండ్లు నిండిన వాటిని స్వచ్ఛందంగా స్క్రాపింగ్ చేసుకుంటే రాయితీలు పొందచ్చనని ఆర్టీఏ కార్యాలయాల్లో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. 15 ఏళ్ల వాహనం అంటే ఇంజిన్ మొత్తం మరమ్మతుకు గురవుతుంది. ఈ విధంగా ఇంజిన్ నుంచి పొగలు వచ్చి వాయు కాలుష్యం ఏర్పడుతుంది. ఇక అధిక శబ్దం చేస్తుంది కాబట్టి శబ్ధ కాలుష్యం కూడా ఉంటుంది. అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీలు నిర్వహిస్తూ పట్టుకుంటూ ఫైన్లు వేస్తున్నారు. స్క్రాపింగ్ ఉపయోగాలను కూడా వివరిస్తున్నారు. ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించిన వాహనాలు 20 ఏండ్ల లోపు స్క్రాప్ చేస్తే.. ఏటా పన్నుపై 10 శాతం రాయితీ కలుగుతుంది. సొంత వాహనం 15 ఏండ్ల తర్వాత స్వచ్ఛందంగా స్క్రాప్ కు వస్తే సర్టిఫికెట్ ఆఫ్ డిపాజిట్ వర్తిస్తుంది. దీనిలో భాగంగా రెండేళ్లలోపు అదే విలువ గల వాహనం కొంటే మోటార్ వెహికిల్ (ఎంవీ) ట్యాక్స్‌లో మినహాయింపు వస్తుంది. ఈ అంశాలపై వాహనదారులకు విరివిగా అవగాహన కల్పిస్తున్నారు.

## పెరుగుతున్న మస్క్ ఆదాయం

డొనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత ఎలోన్ మస్క్ నికర విలువలో 183 బిలియన్ డాలర్లు పెరిగాయి. మరోవైపు, టెస్లా షేర్లు కూడా మంచి పెరుగుదలను చవిచూశాయి. డిసెంబర్ 4నుండి టెస్లా షేర్లు 72 శాతానికి పైగా పెరిగాయి. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం స్పేస్‌ఎక్స్, దాని పెట్టుబడిదారులు కంపెనీ ఉద్యోగులు, ఇతర వ్యక్తుల నుండి 1.25 బిలియన్ డాలర్ల విలువైన షేర్లను కొనుగోలు చేసేందుకు అంగీరించారు. ఈ డీల్ తర్వాత స్పేస్ ఎక్స్ విలువ 350 బిలియన్ డాలర్లుగా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ స్టార్టప్‌గా అవతరించింది. ఈ ఒప్పందం కారణంగా ఎలాన్ మస్క్ నికర విలువలో 50 బిలియన్ డాలర్లు పెరిగాయి. మరోవైపు టెస్లా షేర్లు పెరగడం వల్ల ఎలాన్ మస్క్ సంపద కూడా పెరిగి 12 బిలియన్ డాలర్లు లాభపడింది. ఎలోన్ మస్క్ ఒక్క రోజులో 62 బిలియన్ డాలర్ల లాభం ఆర్జించాడు. ఆ తర్వాత అతని మొత్తం నికర విలువ 447 బిలియన్ డాలర్లకు పెరిగిందిఅధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిచిన తర్వాత ఎలాన్ మస్క్ సంపద పెరుగుదల మరింత పెరిగింది. నవంబర్ 5న ఎలోన్ మస్క్ నికర విలువ 264 బిలియన్ డాలర్లు. ఇప్పుడు అతని నికర విలువ 447 బిలియన్ డాలర్లు దాటింది. అంటే ఎలోన్ మస్క్ సంపద అతి తక్కువ సమయంలో 183 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రస్తుత సంవత్సరంలో 200 బిలియన్ డాలర్లకు పైగా పెరుగుదల కనిపించింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, జూలై 1, 2023 నాటికి, ఎలోన్ మస్క్ నికర విలువ 126 బిలియన్ డాలర్లు. ఇందులో సుమారు ఒకటిన్నర సంవత్సరాలలో 3.55 రెట్లు అంటే 255 శాతం పెరుగుదల కనిపించింది. మరోవైపు టెస్లా షేర్లలో మంచి పెరుగుదల ఉంది. జీవితకాల గరిష్టస్థాయి 424.88డాలర్లకి చేరుకుంది. టెస్లా షేర్లు నవంబర్ 4 నుండి మంచి పెరుగుదలను చూస్తున్నాయి. నవంబర్ 4న కంపెనీ షేర్ల విలువ 242.84డాలర్లు. ఇందులో ఇప్పటి వరకు 75 శాతం వరకు పెరుగుదల కనిపించింది. అమెరికా స్టాక్ మార్కెట్ ముగిసిన తర్వాత, టెస్లా షేర్లు 5.93 శాతం లాభంతో 424.77డాలర్ల వద్ద ముగిసింది. ఎలోన్ మస్క్ ఈ సంవత్సరం ముగిసేలోపు 500 బిలియన్ డాలర్లపై దృష్టి పెట్టాడు.

# పొంచి ఉన్న పొరుగు ముప్పు




**బంగ్లాదేశ్ నిజ స్వరూపం ఇప్పుడిప్పుడే బయటపడుతోంది. తూర్పు పాకిస్తాన్ పేరును సార్థకం చేసుకోవాలని అనుకుంటుంది. యూనస్‌ని రబ్బర్ స్టాంప్ చేసి పాకిస్తాన్, బంగ్లాదేశ్ ఆర్మీ, గేమ్ అడుతున్నట్లు కనిపిస్తుంది. పాకిస్తానీయులు బంగ్లాదేశ్ వెళ్లడానికి సెక్యూరిటీ క్లియరెన్స్ ఎత్తేశారు. బంగ్లా పాకిస్తాన్‌కు దగ్గరౌతుందనడానికి ఇది పెద్ద నిదర్శనంగా కనిపిస్తోంది.**

ఇండియా సహకారంతో స్వతంత్ర దేశంగా అవతరించిన బంగ్లాదేశ్, భారత్‌కే ముప్పుగా మారుతుందనే సందేహం వస్తోంది. బంగ్లాదేశ్‌లో మధ్యంతర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చూస్తుంటే.. భారత వ్యతిరేక పాకిస్తాన్‌కు మరింత దగ్గరవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయ్. విద్యార్థి ఉద్యమంతో మొదలైన బంగ్లాదేశ్ ఉద్రిక్తత.. తర్వాత, భారత వ్యతిరేక ఉద్యమంగా మార్పు చెందడం చాలా అనుమానాలను రేపింది. బంగ్లాదేశ్ మిలటరీ కనుసన్నల్లో ఏర్పాటైన యూనస్ మధ్యంతర ప్రభుత్వం దీనికి మరింత ఆజ్యం పోసింది. నోబుల్ శాంతి బహుమతి పొందిన ముహమ్మద్ యూనస్.. తన దేశాన్ని తీవ్రమైన అశాంతి దిశగా నడిపే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా, యూనస్‌కి అధికారం వచ్చిన తర్వాత ఉగ్రవాదుల్ని పెంచి పోషించే పాకిస్తాన్‌కు బంగ్లాదేశ్ మరింత దగ్గరయ్యింది. పాకిస్తాన్ నాయకులతో పెరిగిన సంప్రదింపుల నుండీ పాక్‌తో చేసుకుంటున్న మిలటరీ ఒప్పందాల వరకూ చాలా అంశాల్లో పాక్‌బంగ్లాదేశ్‌ల మధ్య బంధం బలపడుతూ ఉంది. బంగ్లాదేశ్ పాకిస్తాన్ నుండి భారీ సంఖ్యలో ఆయుధాలను కొనుగోలు చేసింది. దీని తర్వాత, కొన్ని రోజుల క్రితమే, బంగ్లాదేశ్ భారత్ సరిహద్దుల్లో అత్యంత బలమైన వార్ డ్రోన్లను మొహరించింది. నిఘా కోసం మాత్రమే పెట్టామంటూ బొంకింది కూడా. ఇక, తాజాగా, మిలటరీ ఆదేశాలతో నడుస్తున్న యూనస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

గతంలో పాకిస్తానీయులు బంగ్లాదేశ్ రావాలంటే సెక్యూరిటీ క్లియరెన్స్ తప్పనిసరిగా ఉండేది. అలాంటిది, ఇప్పుడు ఆ క్లియరెన్స్ ఏమీ లేకుండానే వీసాలకు అనుమతి ఇచ్చేశారు పాక్ ఉగ్రవాదులు కూడా స్వేచ్ఛగా బంగ్లాదేశ్‌లోకి అడుగుపెట్టడానికి ఎంట్రీ మరింత సులువుగా మార్చారు. బంగ్లాదేశ్ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని సెక్యూరిటీ సర్వీసెస్ విభాగం.. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ఈ మేరకు సమాచారం ఇచ్చినట్లు ఆ దేశ స్థానిక మీడియా చెప్పింది. అయితే, ప్రభుత్వం నిర్ణయంపై అక్కడ నుండి ఎలాంటి కామెంట్లూ రాలేదు. గతంలో, తమ దేశంలోకి ఉగ్రవాదుల్ని రాకుండా అరికట్టడానికి చేసిన చట్టాన్ని ఇప్పుడు ఎందుకు ఎత్తేశారనే దానిపై ఎలాంటి విశ్లేషణ లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. 2019 నుండి.. పాకిస్తాన్ పౌరులు బంగ్లాదేశ్ వీసా పొందాలంటే బంగ్లా సెక్యూరిటీ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ నుండి "నో అబ్జెక్షన్" సర్టిఫికేట్ పొందాలి. ఆ సమయంలో పాకిస్తాన్‌బంగ్లాదేశ్ మధ్య కొనసాగుతున్న రాజకీయ, దౌత్యపరమైన ఉద్రిక్తతల మధ్య భద్రతా ప్రోటోకాల్స్‌లో భాగంగా ఈ విధానం ప్రవేశపెట్టారు.

**మహ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పాకిస్తాన్‌బంగ్లాదేశ్ సంబంధాలను మెరుగుపరచడంలో భాగంగా ఈ విధానాన్ని రద్దు చేశారు. ఇకపై, సెక్యూరిటీ క్లియరెన్స్ అవసరం లేదంటూ నిర్ణయం తీసుకున్నారు. నవంబర్‌లో కరాచీ నుండి చిట్టగాంగ్‌కు నేరుగా కార్గో నౌకల తరలింపును బంగ్లాదేశ్ ప్రభుత్వం అనుమతించిన ఒక నెల తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. డిసెంబర్ 3న, బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ హైకమిషనర్ సయ్యద్ అహ్మద్ మరూఫ్, బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ అధినేత బేగం ఖలీదా జియాను తన ఇంటిలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.**

అయితే, మహ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పాకిస్తాన్‌బంగ్లాదేశ్ సంబంధాలను మెరుగుపరచడంలో భాగంగా ఈ విధానాన్ని రద్దు చేశారు. ఇకపై, సెక్యూరిటీ క్లియరెన్స్ అవసరం లేదంటూ నిర్ణయం తీసుకున్నారు. నవంబర్‌లో కరాచీ నుండి చిట్టగాంగ్‌కు నేరుగా కార్గో నౌకల తరలింపును బంగ్లాదేశ్ ప్రభుత్వం అనుమతించిన ఒక నెల తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. డిసెంబర్ 3న, బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ హైకమిషనర్ సయ్యద్ అహ్మద్ మరూఫ్, బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ అధినేత బేగం ఖలీదా జియాను తన ఇంటిలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం ఈ ప్రకటన రావడం చర్చకు దారి తీసింది. దేశ భద్రతకు అవసరమైన ఈ చర్యను మాఫీ చేయడంపై చాలా మంది విమర్శలు కూడా చేస్తున్నారు. ఖలీదా జియా బంగ్లాదేశ్ ప్రభుత్వంలో ఎలాంటి అధికారిక హోదాలో లేకపోయినప్పటికీ.. ఆమే సలహా మేరకే ఇది జరిగినట్లు కొందరు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో.. బంగ్లా ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్‌ఉజ్‌జమాన్ కనుసన్నల్లో గవర్నమెంట్ చీఫ్ సలహాదారుగా ఉన్న యూనస్ రబ్బర్ స్టాంప్‌లా వ్యవహరిస్తున్నారనే కామెంట్లు వస్తున్నాయి. ప్రస్తుతం, బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో ఉగ్రవాదులు, ఛాందసవాదులను అనుమతించే "ఫాసిస్ట్ పాలన" నడుస్తుందని ఆరోపించారు.

డిసెంబర్ 8న లండన్‌లో విదేశీ అవామీ లీగ్ మద్దతుదారుల సమావేశానికి వర్చువల్‌గా చేసిన ప్రసంగంలో హసీనా ఈ వ్యాఖ్యలు చేశారు. తన ప్రభుత్వాన్ని కూలదోసిన జూలైఆగస్టు అల్లర్ల వెనక యూనస్ "మాస్టర్ మైండ్" ఉందని కూడా ఆమె ఆరోపించారు. ఆగస్టు 5 నుండి, మైనార్టీలు, హిందువులు, క్రైస్తవులు, బౌద్ధుల ప్రార్థనా స్థలాలపై దాడులు విపరీతంగా జరుగుతున్నాయనీ.. యూనస్ పాలనలో జమాత్, ఉగ్రవాదులు స్వేచ్ఛగా తిరుగుతున్నారంటూ విమర్శించారు. కాల్పులు, హత్యలకు పాల్పిడిన ఉగ్రవాదులు, నేరస్థులకు యూనస్ ప్రభుత్వం క్షమాభిక్ష కల్పిస్తోందని హసీనా ఆరోపించారు.

హసీనా విడుదల చేసిన 37 నిమిషాల ఆడియో రికార్డింగ్‌ను బంగ్లాదేశ్ స్టూడెంట్స్ లీగ్, బంగ్లాదేశ్ అవామీ లీగ్ ఫేస్‌బుక్ పేజీలో షేర్ చేశారు. అయితే, ఈ కీలక పరిణామల మధ్య తాజాగా భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ డిసెంబర్ 9న ఢాకా పర్యటించారు. అక్కడ, యూనస్‌తో సమావేశమైన మిస్రీ... బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీల భద్రతపై ఆందోళనను తెలియజేశారు. "సాంస్కృతిక, మత, దౌత్యపరమైన ఆస్తులపై దాడులు చేయడం విచారకరమని" మిస్రీ, యూనస్‌కు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే, ఇటీవల, దేశ ద్రోహం కేసులో బంగ్లా పోలీసులు అరెస్ట్ చేసిన ఇస్కాన్ గురువు చిన్మోయ్ కృష్ణ దాస్ కేసును వాదించే న్యాయవాదిని కూడా కేసును వాదించకుండా నిరోధించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. దేశం చట్టపరమైన హక్కులను ఉల్లంఘిస్తుందని ఆరోపిస్తున్నారు. ఇక, బంగ్లాదేశ్‌లో ప్రస్తుతమున్న పరిస్థితిపై యూరోపియన్ యూనియన్ కూడా స్పందించింది. యూనస్ నేతృత్వంలో నడుస్తున్న ప్రభుత్వం చట్టపరమైన పాలనకు ప్రాధాన్యతనివ్వాలని, విధి విధానాలను గౌరవించాలని, దేశ పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడాలని కోరింది. బంగ్లాదేశ్‌లో మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలపై తీవ్రంగా స్పందించింది. ఏది ఏమైనప్పటికీ... భారతదేశానికి వ్యతిరేకిగా.. చైనాకు అనుకూలంగా ఉన్న బంగ్లా ఆర్మీ చీఫ్, జనరల్ వాకర్‌ఉజ్‌జమాన్ ఆదేశాలమేరకే మహ్మద్ యూనస్ ప్రభుత్వం నడుస్తుందనే వాదన గట్టిగా ఉంది. అందుకే, భారత్‌కు వ్యతిరేకంగా బంగ్లాదేశ్, పాకిస్తాన్‌కు దగ్గరౌతుందని నిపుణులు కూడా భావిస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

## అల్లు అర్జున్ అరెస్ట్

ఆమె కొడుకు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.. అయితే.. ఈ కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.. ఈ కేసు దర్యాప్తులో భాగంగా చిక్కడపల్లి పోలీసులు శుక్రవారం అల్లు అర్జున్ ఇంటికెళ్లి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అయితే.. అల్లు అర్జున్ అరెస్ట్ సమయంలో హైడ్రామా నెలకొంది.. పోలీసుల తీరుపై అల్లు అర్జున్ అసహనం వ్యక్తంచేశారు.. దుస్తులు మార్చుకునే సమయం కూడా ఇవ్వలేదంటూ అల్లు అర్జున్ పేర్కొన్నారు.. పోలీసులు నేరుగా ఇంట్లోకి రావడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు.. ఇది టూమచ్ అంటూ పోలీసుల తీరుపై అల్లు అర్జున్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తీసుకెళ్లడం తప్పుకాదని.. అరెస్టు చేయడం తప్పుకాదని.. కానీ.. డ్రెస్ కూడా మార్చుకోనివ్వరా.. ? టు మచ్ .. ఇది మంచి విషయం కాదంటూ అల్లు అర్జున్ పేర్కొన్నారు. అల్లు అరవింద్ కూడా అర్జున్‌తోపాటు పోలీస్ వాహనం ఎక్కడంతో.. వద్దని వారించిన బన్నీ. దీనికి సంబంధించి ఏం జరిగినా.. అది మంచైనా, చెడైనా అంతా నాదేనంటూ తండ్రిని అల్లు అర్జున్ పోలీస్ వాహనం నుంచి దించేశారు.అల్లు అర్జున్ అరెస్ట్ తర్వాత పోలీసులు చిక్కడ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.. ప్రస్తుతం అల్లు అర్జున్ స్టేట్మెంట్ ను పోలీసులు రికార్డ్ చేస్తున్నారు. రిమాండ్ రిపోర్ట్ రెడీ అనంతరం పోలీసులు అల్లు అర్జున్ ను గాంధీ ఆసుపత్రికి తరలించనున్నారు. ఆ తర్వాత అల్లు అర్జున్‌ను నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టనున్నారు.పుష్ప 2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోయింది.. అయితే ఈ ఘటనపై స్పందించారు అల్లు అర్జున్. రేవతి ఫ్యామిలీకి అల్లు అర్జున్ సంతాపం తెలియజేశారు. తన తరఫున బాధిత కుటుంబానికి 25లక్షలు అందిస్తానని చెప్పారాయన. అయితే అల్లు అర్జున్‌తో పాటు సంధ్య యాజమాన్యం అల్లు అర్జున్ వ్యక్తిగత భద్రత సిబ్బందిపై కేసు నమోదైంది. 105, 118(1)r/w3(5) BNS యాక్ట్ కింద కేసు నమోదైంది. తొక్కిసలాటకు థియేటర్ యాజమాన్యమే కారణమని పోలీసులు ఆరోపించారు. అల్లు అర్జున్‌ను నిందితుడిగా చేర్చారు పోలీసులు. ఈ కేసులో ఇప్పటికే సంధ్య థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి, అరెస్టు చేశారు

**కన్నీళ్లు పెట్టిన స్నేహ**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. పుష్ప 2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోయింది.. అయితే ఈ ఘటనపై స్పందించారు అల్లు అర్జున్. రేవతి ఫ్యామిలీకి అల్లు అర్జున్ సంతాపం తెలియజేశారు. తన తరఫున బాధిత కుటుంబానికి 25లక్షలు అందిస్తానని చెప్పారాయన. అయితే అల్లు అర్జున్‌తో పాటు సంధ్య యాజమాన్యం అల్లు అర్జున్ వ్యక్తిగత భద్రత సిబ్బందిపై కేసు నమోదైంది. 105, 118(1)r/w3(5) BNS యాక్ట్ కింద కేసు నమోదైంది. తొక్కిసలాటకు థియేటర్ యాజమాన్యమే కారణమని పోలీసులు ఆరోపించారు. అల్లు అర్జున్‌ను నిందితుడిగా చేర్చారు పోలీసులు. ఈ కేసులో ఇప్పటికే సంధ్య థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి, అరెస్టు చేశారు. చిక్కడపల్లి పోలీసులు బన్నీని అరెస్ట్ చేయడంతో స్నేహారెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. పోలీసులు ఇంటికి రావడంతో టెన్షన్ పడిన స్నేహారెడ్డి. భార్య భుజం తట్టి ధైర్యం చెప్పారు అల్లు అర్జున్. డిసెంబర్ 4, రాత్రి 9గంటలకు హైదరాబాద్ సంధ్య థియేటర్‌కు పరిమితికి మించి ప్రేక్షకులు రావడంతో తొక్కిసలాట జరిగింది. గేట్ దగ్గరకు జనాలు చొచ్చుకురావడంతో అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు ఇంకా చికిత్స పొందుతున్నారు.



**రిమాండ్ కుతరలింపు**

అల్లు అర్జున్ సుకుమార్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప (సినిమాతో పాన్ ఇండియా హీరోగా గుర్తింపు తెచ్చుకున్నారు. అంతేకాదు ఈ సినిమాతో ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు కూడా లభించింది. ఈ సినిమా సీక్వెల్ గా దాదాపు మూడేళ్ల కష్టం తర్వాత 'పుష్ప 2' సినిమా విడుదల చేశారు. అయితే విడుదలైన తర్వాత కష్టానికి ప్రతిఫలం లభించింది. ఐదు రోజుల్లోనే రూ.1000 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. అయితే ఆ ఆనందం మాత్రం ఒక్కరోజు కూడా నిలవలేదని చెప్పాలి. తాజాగా అల్లు అర్జున్ అరెస్ట్ అవడంతో ఆయనకు బెయిల్ తీసుకొచ్చే ప్రయత్నాలు ఎన్నో జరిగాయి. కానీ నాంపల్లి కోర్టులో విచారణ జరపగా 14 రోజులు రిమాండ్ విధించింది నాంపల్లి కోర్టు. దీన్నిబట్టి చూస్తే 14 రోజుల వరకు అల్లు అర్జున్ జైలు జీవితం గడపబోతున్నారు. అటు అల్లు అరవింద్, ఇటు చిరంజీవిఎంతగానో ప్రయత్నం చేశారని , కానీ బెయిల్ ఇవ్వడానికి కోర్టు నిరాకరించింది. ఏది ఏమైనా అల్లు అర్జున్ లాంటి స్టార్ హీరో ఇప్పుడు జైలు జీవితం గడవబోతున్నారని తెలిసి అభిమానులు సైతం ఈ షాక్ నుంచి కోలుకోలేకపోతున్నట్లు సమాచారం.

**అసలేం జరిగిందంటే..?**

అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప 2 డిసెంబర్ 4వ తేదీన బెనిఫిట్ షోలు వేశారు. హైదరాబాదులోని సంధ్యా థియేటర్లో సినిమా చూడడానికి పెద్ద ఎత్తున ఆడియన్స్ వచ్చారు. అయితే అదే రోజు ఆ థియేటర్లో సినిమా చూడడానికి అల్లు అర్జున్ కూడా వచ్చారు. అల్లు అర్జున్ ని చూడడానికి అభిమానులు ఎగబడగా తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 39 సంవత్సరాల రేవతి అనే మహిళ అక్కడికక్కడే మరణించగా.. ఆమె కొడుకు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. సీపీఆర్ చేసినా సరే ఫలితం లేకపోవడంతో బాలుడిని దగ్గరలో ఉన్న హాస్పిటల్ కు తీసుకెళ్లారు. ప్రస్తుతం బాలుడు పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన పైన అల్లు అర్జున్ ను అరెస్టు చేశారు. అయితే ఈ విషయంపై స్పందించిన రేవతి భర్త భాస్కర్ మాత్రం.. అల్లు అర్జున్ ఇప్పుడు అరెస్టు కావడానికి తనకు ఎటువంటి సంబంధం లేదని, అల్లు అర్జున్ పై పెట్టిన కేసును తాను విత్డ్రా చేసుకుంటానని కూడా చెబుతున్నారు. ఏది ఏమైనా జరగాల్సిన నష్టం జరిగిందని ఆడియన్స్ కామెంట్లు చేస్తున్నారు.

**చట్టం ముందు అందరూ సమానమే: సిఎం రేవంత్ రెడ్డి**

అల్లు అర్జున్ అరెస్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు.చట్టం ముందు అందరూ సమానమే అని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. తొక్కిసలాట ఘటనలో ఒకరు మృతి చెందడంతో పోలీసులు చర్యలు తీసుకున్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందన్నారు. ఇందులో తన జోక్యం ఏమీ ఉండదని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు, అల్లుఅర్జున్ కు సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షల చేయించారు పోలీసులు. ప్రస్తుతం ఆయనను నాంపల్లి కోర్టులో హాజరుపర్చేందుకు తరలిస్తున్నారు. కాగా.. అల్లుఅర్జున్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్ పై విచారణను హైకోర్టు సాయంత్రం నాలుగు గంటలకు వాయిదా వేసింది.

**బన్నీకి బెయిల్**

నటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట లభించింది. అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు చేసింది. అల్లు అర్జున్ ఏ11గా పేర్కొన్న పోలీసులు.. మధ్యాహ్నం 1.30కి అరెస్టు చేసినట్లు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. క్వాష్ పిటిషన్‌పై విచారణ అత్యవసం కాదని.. సోమవారం వినాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కోర్టును కోరారు. అల్లు అర్జున్ అరెస్టయినందున బెయిల్ కోసం అవసరమైతే మరో పిటిషన్ వేసుకోవాలన్నారు. క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.

**అల్లు అర్జున్ అరెస్ట్ పైన కేటీఆర్ స్పందన**

అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును చేసిన అతిని ఖండిస్తున్నానని బీఆర్ఎస్ నేత కేటీఆర్ అన్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న స్టార్ అల్లు అర్జున్ అరెస్టు పాలకుల అభద్రతాభావానికి తార్కాణం. తొక్కిసలాట బాధితుల పట్ల నాకు పూర్తి సానుభూతి ఉంది, కానీ అసలు తప్పు ఎవరిది? నేరుగా ఆయనకు సంబంధం లేని అంశంలో అల్లు అర్జున్ ని సాధారణ నేరస్తుడిలా పరిగణించడం సరైంది కాదని అన్నారు. సంబంధం లేని అంశంలో అల్లు అర్జున్ అరెస్టు చేయడం న్యాయమైతే... హైడ్రా పేరుతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారి మరణానికి కారణమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కూడా కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని అన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగుల పక్షపాతిగా ఉండాలి

- తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి
- ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్



**జయభేరి, మేడ్చల్ :**

తెలంగాణ విద్యా శాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, తదితర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ కలెక్టరేట్ ముందు 4వ రోజు చేపట్టిన దీక్ష శిబిరాన్ని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు సందర్శించి, సంఘీభావం తెలియజేసారు. అనంతరం ఉద్యోగులు డిమాండ్లతో కూడిన వినతిపత్రం ను రాష్ట్ర ప్రభుత్వానికి నివేధించాలని ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ద్వితీయ శ్రేణి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. గత 2023 సంవత్సరంలో బీఆర్ఎస్ హయాంలో నాటి తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెగ్యులర్ చేస్తామని హామీని ఇప్పుడు విస్మరించడం శోచనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మండల, జిల్లా స్థాయిలో సిస్టం అనలిస్ట్, టెక్నికల్ పర్సన్స్, ఆపరేటర్లు, డేటా ఎంట్రీ, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్, స్పెషల్ ఆఫీసర్స్, అటెండెర్స్, తదితర వివిధ విభాగాలలో మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 109మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పనిచేస్తున్నారన్నారు. వీరందరూ చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నా, ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తంచేశారు. అదే విధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత తో కూడిన పే స్కేల్ ఇవ్వాలని, ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియామకాలలో స్థిరత్వాన్ని కల్పించాలనే డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దీక్షలు చేస్తున్న ప్రభుత్వం అలసత్వం వహించడం సిగ్గు చేటు అన్నారు. విద్యా శాఖను గాడిలో పెట్టాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి అదే విద్య శాఖ ఉద్యోగుల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎద్దేవా చేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ పరిధిలో గత నాలుగు రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న ఉద్యోగులకు పరోక్ష మద్దతు ఇవ్వాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారి , సమ్మె చేస్తున్న సమగ్ర ఆయా శాఖల ఉద్యోగులు కాకుండా వేరే ఇతర ప్రైవేట్ ఉద్యోగులతో శాఖ పనులు చేయించాలని నిర్ణయిస్తున్నారని, ఈ డీఈఓ చర్యలను ఏ ఐ వై ఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల పట్ల ఉదాసీనత కనబర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఫణి కుమార్, ఉద్యోగుల దేదీప్య, మల్లేష్, కిరణ్, స్వామి,సత్యనారాయణ, ఇందిరా, మధులత, నిర్మలలతో పాటు 70మంది పాల్గొన్నారు.



## లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో అగ్ని ప్రమాదం

- ప్రమాదవశాత్తూ అగ్నికి ఆహుతైన ఇల్లు
- సర్వం కోల్పోయిన బాధితులు
- ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుల విన్నపం

**జయభేరి, డిసెంబర్ 13:**

ప్రమాదవశాత్తూ ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించి భారీ ఆస్థినష్టం వాటిల్లింది. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. లాల్ గడి మలక్ పేట్ గ్రామానికి చెందిన వీరాల మాణిక్యంచారీ వడ్రంగి పని చేస్తుంటారు. ఇతనికి భార్య అనిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే రోజువారి మాదిరిగా పిల్లలను స్కూల్ కు పంపించిన వారు కూలి పని కోసం ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. వీరు వెళ్లిపోయిన తర్వాత ఇంట్లోనుంచి పొగలు రావడంతో గమనించిన స్థానికులు వారికి సమాచారం అందించి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే ఇల్లు కాలి అంత బూడిదైపోయింది. ఈ ప్రమాదంలో ఇంట్లో పోగుచేసుకున్న కూలిడబ్బులు దాదాపు రూ.25 వేల నగదుతో పాటు టీవీ, ఫ్యాన్, బీరువా, బట్టలు, పూర్తిగా దగ్ధమైపోయాయి. నగదు, వస్తువులు, ఇంటితో కలిపి సుమారుగా రూ.20 లక్షల పైగా ఆస్థినష్టం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అగ్ని ప్రమాదంతో తాము సర్వం కోల్పోయామని, తమకు కట్టుబట్టలే మిగిలాయని బోరున విలపించారు. ప్రభుత్వం తమను ఆదుకుని ఆర్థికంగా ఆదుకోవాలని వారు విన్నవించుకున్నారు.



## భగీరథ బాలల వికాస కేంద్రం 16 వార్షికోత్సవ వేడుకలు

- గ్రామీణ ప్రాంతాలలోని చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలనే తమ ఉద్దేశ్యం - విజయలక్ష్మి

**జయభేరి, డిసెంబర్ 13:**

మేడ్చల్ జిల్లా లాల్ గడి మలక్ పేట్ గ్రామంలోనీ భగీరథ బాలల వికాస కేంద్రం 16 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా సూపర్ సంగీత్ ఫంక్షన్ హాల్ లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ బి ఎల్ ఇంజనీరింగ్ సంస్థ సహకారంతో 28 అంగన్ వాడి కేంద్రాలలోని సుమారు 550 మంది చిన్నారులకు ప్రతీ రోజు పాలు, అరటి పండ్లు , బర్త్ డే గిఫ్ట్ లు, మూడు జతల యూనీఫామ్స్ అంగన్ వాడి కేంద్రాలకు అవసరమైన వస్తువులు అందించారు. ఈ సందర్భంగా సి








ఎస్ ఆర్ కో ఆర్డినేటర్ విజయలక్ష్మి మాట్లాడుతూ 2008 లో కేవలం 72 మందితో ప్రారంభమైన ఈ సంస్థ ఈనాడు 2000 మందితో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో తమ సేవా కార్యక్రమాలు మరింత విస్తరింప చేస్తామని వెల్లడించారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లోనీ చిన్నారులు పౌష్టికాహార లోపంతో బాధపడకూడదనే ఉద్దేశ్యంతో ఈ బృహత్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ జనరల్ మేనేజర్ హనుష్ సూర్పనేని, హెచ్ బి ఎల్ పరిశ్రమ సిబ్బంది కిరణ్ బాబు, కృష్ణప్రసాద్, దేశ్ ముఖ్, సూపర్ వైజర్ రేణుక, అంగన్ వాడి టీచర్లు, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులుకు అండగా వై.ఎస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట

**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లాలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ సీఎం వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు "అన్నదాత కు అండగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ" అనే కార్యక్రమంలో భాగంగా వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో అన్నదాతల సమస్యలు పరిష్కరించాలని అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ వరకు రైతులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ నిరసన ర్యాలీతో వెళ్లి కూటమి ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తూ పెట్టుబడి సాయం ఇవ్వకపోవడం మరియు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి కలిసి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు , మాజీ ఎమ్మెల్యేలు అన్నంరెడ్డి అదీప్ రాజ్, కరణం ధర్మ శ్రీ, కన్నబాబు రాజు, అనకాపల్లి మాజీ ఎంపీ బిసెట్టి సత్యవతి, పాయకరావుపేట సమన్వయకర్త కంబాల జోగులు, వై.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి బొడ్డెడ ప్రసాద్ వినతి పత్రం అందజేశారు.ఈ సంద్భంగా అనకాపల్లి జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షుడు బూడి ముత్యాల




నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం అందుతుందని రైతులు ఆశించారు అని, అయితే రెండు వ్యవసాయ సీజన్లు గడిచిపోతున్నా కూటమి సర్కారు పైసా సాయం జమ చేసిన పాపాన పోకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడి సాయం కింద రూ 10,718 కోట్లు చెల్లించాల్సి ఉండగా బడ్జెట్ లో రూ.1000 కోట్లే విదిలించిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు రూపాయి కూడా ఇవ్వలేదు అని మండిపడ్డారు. మరోవైపు పంటల బీమా ప్రీమియం బకాయిలను ఎగ్గొట్టి రైతులకు దక్కాల్సిన రూ.1,385 కోట్ల పంటల బీమా పరిహారాన్ని అందకుండా చేసింది.సున్నా వడ్డీ రాయితీ కింద రూ.131.68 కోట్ల కనీసం దాని ఊసే ఎత్తడం లేదని రబీలో కరువు సాయం బకాయిలు రూ.319.59 కోట్లు ఎగ్గొట్టింది అని అన్నారు. ఖరీఫ్ ధాన్యాన్ని కొనే నాధుడు లేక రైతులు అల్లాడిపోతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్నెల్లలోనే రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడింది. గత ఐదేళ్ల పాటు వెన్నుదన్నుగా నిలిచిన వైఎస్సార్ ఉచిత పంటల బీమాను కూటమి సర్కారు రాగానే అటకెక్కించడంతో ఆ భారం భరించలేక, బ్యాంకుల చుట్టూ తిరగలేక, అవస్థలు పడలేక అన్నదాతలు పంటల బీమాకు దూరమవుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏకంగా 70 మంది వరకు రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడగా ఏ ఒక్కరికీ ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకోలేదని తడిసిన,రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తేమలక్కలతో రైతులను ఇబ్బంది పెట్టడం మానుకోవాలని, ఉచిత పంటల బీమాను పునరుద్ధరించాలని రైతులపై అదనపు భారం మోపే చర్యలు మానుకోవాలని తెలిపారు.





## వ్యాపార రంగంలో రాణించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

స్వయం కృషితో ఎదిగి వ్యాపార రంగంలో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కినారా గ్రాండ్ లో జరిగిన ELMED Life Sciences Pvt Ltd 6వ వార్షికోత్సవ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బాబ్జీ రెడ్డి, మల్లారెడ్డి BRS పార్టీ నాయకులు, బైరి నవీన్ గౌడ్, మాజీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి సంస్థ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## 13వ రోజు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం




**జయభేరి, ఘట్కేసర్ :**

ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా 13వ రోజు క్రిస్టియన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కూర్చున్నవారు బి కృపా నిధి. కే కుమార్. సుక్క జాషువా. దొడ్డిగర్ల యేసు రమేష్. ఎస్ ఎఫ్రైమ్. కే కేశవ్ కుమార్. రిబ్కా శ్యామ్ నా తరి. బి రుబేన్. డి దర్శనం దావీదుకు ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి. ఘట్కేసర్ సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి. మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్. ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి. సహకార బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి. సహకారం బ్యాంక్ మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్. వారికి పూలమాలవేసి దీక్షలో కూర్చోబెట్టారు. దీక్షకు సంఘీభావం తెలిపిన కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి. కొమ్మిడి విక్రమ్ రెడ్డి, మైనార్టీ నాయకులు సలీం, మాజీ వార్డ్ సభ్యులు శేఖర్ గుప్తా, కౌన్సిలర్ బేతాళ నర్సింగ్ రావు దీక్షకు సంఘీభావం తెలిపినారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమలాకర్. బచ్చు ప్రమోద్ గుప్తా. బచ్చు నగేష్ గుప్తా. పల్లి విజయ్ గౌడ్. ఎండి సిరాజ్. డాక్టర్ ములుగురం జంగయ్య. మాజీ ఎంపీటీసీ చిలుకూరి గోపాల్ రెడ్డి. రోడ్డ యాదగిరి. ఎర్రోళ్ల సత్యనారాయణ. దీకొండ రఘు. పడిగం వెంకటేశ్వరరావు. దేవదానం. భోగ అర్జున్. ఎంఏ ఖలీల్. గఫర్. శానవాజ్. జహంగీర్. ఎండి నజీర్. లక్ష్మయ్య. అంజయ్య చారి. మడిపడిగే లక్ష్మయ్య. అశోక్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు




**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 13 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామంలో ప్రధాన రహదారి మూలమలుపు వద్ద వాహనదారులకు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి ఈ విషయాన్ని గజ్వేల్ సిఐ సైదా దృష్టికి గ్రామస్థులు తీసుకువెళ్ళారు..శుక్రవారం కోల్గుర్ గ్రామాన్ని సందర్శించి మూలమలుపు రోడ్డు పక్కన ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటు చేపించి రేడియం స్టిక్కర్లు వేయించారు ఈ సందర్భంగా సిఐ సైదా మాట్లాడుతూ వాహనదారులు గ్రామంలో రోడ్డు మూలమాలపై జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు, కాగా మా విన్నపం విన్న సైదా మా గ్రామానికి వచ్చి మాకు సహాయ సహకారాలు అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## జాయింట్ కలెక్టర్ ను కలిసిన నాయకులు




**జయభేరి, ములుగు, డిసెంబర్ 13 :**

జిల్లా జాయింట్ కలెక్టర్ ను ములుగు మండల కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో కలిశారు.వారిని కలిసి మండల పరిధిలోని గ్రామాల సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. అలాగె కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో కొనసాగుతున్న అనేక సంక్షేమ పథకాలపై ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వారి సహకారాన్ని కోరుతూ వారిని కలిసినట్టు తెలిపారు.



# కేశ్వాపూర్ లో ముగిసిన ఎన్ ఎస్ ఎస్ గ్రామ వికాస కార్యక్రమం

- పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి - ఎంపిడివో వత్సలాదేవి

✍ జయభేరి, డిసెంబర్ 13:

కేశ్వాపూర్ గ్రామంలో శ్రీ నిధి కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ గ్రామ వికాస కార్యక్రమం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో చివరి రోజు ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడివో వత్సలాదేవి పంచాయితీ కార్యదర్శి మల్లిఖార్జున్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ గ్రామ వికాస కార్యక్రమంలో 7 రోజుల పాటు శ్రీ నిధి కళాశాల విద్యార్థులు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ప్రతీ ఒక్కరు కూడా పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నిధి కళాశాల పోగ్రామ్ అధికారి ప్రీతి జీవన్, పలు శాఖల అధికారులు, ఫాకల్టీ, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రులకు ఉచితంగా హెల్మెట్ లు అందచేత

- స్వచ్ఛంద సంస్థ సహకారంతో కార్యక్రమం చేపట్టనున్న పాఠశాల యాజమాన్యం




✍ జయభేరి, డిసెంబర్ 13:

తూంకుంటలోని విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాలలో ఈ నెల 14 న స్వచ్ఛంద సంస్థ సహకారంతో పాఠశాలలో చదువుతున్న 350 మంది విద్యార్థుల తల్లి దండ్రులకు ఉచితంగా హెల్మెట్ లు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు వెల్లడించారు.

# పూర్తిగా న్యాయం జరిగే వరకు పనులు జరగనివ్వం

- గజ్వేల్ బిఆర్ఎస్ ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి



✍ జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 13 :

పూర్తీ న్యాయం జరగకుండానే టీజీఐసీసీ కోసం సేకరించిన భూముల్లో పనులు జరుగుతుంటే ఆపేశారు రైతులు. వర్గల్ మండలం ఆవుసులోనిపల్లి,నగరం తండా, రామక్క పేటలో టీజిఐఐసి కి భూములు కోల్పోయిన పలువురు, రైతులకు తమకు న్యాయం జరిగే వరకు పరిశ్రమల ఏర్పాటు పనులు ఆపాలని కంపెనీ ప్రతినిధులతో వాగ్వాదం చోటు చేసుకుంది. రైతులకు మాజీ ఎఫ్డీసి చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, వేలూరి కిష్టరెడ్డీ తదితర బిఆర్ఎస్ నాయకులు మద్దతు పలికారు.

# నవోదయలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




✍ జయభేరి, వర్గల్, డిసెంబర్ 13 :

సిద్దిపేట్ జిల్లా వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో ఈ నెల 15 పూర్వ విద్యార్థినీ విద్యార్థుల సమ్మేళనం జరుగనున్నదని విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీ డి రాజేందర్ తెలియజేశారు. ఈ సమావేశంలో సుమారు 350 నుంచి 400 వరకు పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ అభివృద్ధికి సహకరించడానికి పూర్వ విద్యార్థుల వద్ద ఉన్న ప్రణాళిక గురించి చర్చించే అవకాశం ఉన్నదని ఆయన తెలిపారు. కార్యక్రమాలు ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్నాయి. పూర్వ విద్యార్థినీ విద్యార్థుల అసోసియేషన్ కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నారని ప్రిన్సిపల్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, విద్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొనబోతున్నారు.

# సమిష్టిగా అభివృద్ధి చేద్దాం

- సోలార్ పవర్ ప్లాంట్, డైరీ ఫాం, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో మహిళలకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలి
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

✍ జయభేరి, పరకాల, డిసెంబర్ 13:



వరంగల్ జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య లతో కలిసి రెండు జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజక వర్గం అభివృద్ధి పదంలో నడిపించుటకు సమిష్టి గా రెండు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారుల కృషి ఎంతో అవసరమని వారు అన్నారు. జిల్లాల్లో మహిళా సాధికారతతో చేపట్టే కార్యక్రమాలను మెప్మా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచుటకు నియోజకవర్గ అభివృద్ధికి సోలార్ పవర్ ప్లాంట్, డైరీ ఫామ్ ఏర్పాటు, అదేవిధంగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఏర్పాట్లు చేయాలని కోరారు.

ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు సముచిత స్థానం కల్పించుటకు మహిళా సాధికారత సాదించుటలో భాగంగా డైరీ ఫామ్ ఏర్పాటుకు దిశ నిర్దేశం చేయాలని అన్నారు.

**పరకాల పై ప్రత్యేక దృష్టి**

పరకాల అభివృద్ధికి మండలానికో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ భూములను గుర్తించుటకు తహసీల్దార్లను పురమాయించాలని జిల్లా కలెక్టర్లను కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో పాల ఉత్పత్తి ఎంతైనా అవసరం అని ప్రజలకు నాణ్యమైన పాలు అందించుటకు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు డైరీ ఫాం అవసరముందన్నారు. ఉకల్, సంగెం, కాపుల కనపర్తి సొసైటి సభ్యులతో ములుకనూర్ డైరీ ని సంధర్శించడమైనదని,అందులో దాదాపు 20 వేల మంది మహిళలు విజయవంతంగా డెయిరీ ఫాంను నడిపిస్తున్నారని, తద్వారా రోజుకు దాదాపు 60 నుండి 70 వేల పాలు ఉత్పత్తి చేసి హైద్రాబాదు తరహాలో వివిధ ప్రాంతాలకు పాలు సరఫరా చేయగలుగుతున్నారని అదే తరహా లో నియోజకవర్గం అభివృద్ధి కి జిల్లా కలెక్టర్ల తో పాటు జిల్లా యంత్రాంగం కృషి చేయాలని వారు అన్నారు.

# గద్దర్ ప్రజా మహాసభను విజయవంతం చేద్దాం

- కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు
- డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

✍ జయభేరి, ములుగు, డిసెంబర్ 13 :



సిద్దిపేట విపంచి కళా నిలయంలో ఈ నెల 15 న గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ప్రజా మహాసభలో ప్రజా యుద్ధ నౌక గద్దరన్న రచించిన నాలుగు పుస్తకాలను అవిష్కరించనున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తెలిపారు. శుక్రవారం మండల పరిధి లోని చేబర్తి ఎర్రవల్లి గ్రామాల్లో గద్దర్ ప్రజా మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ ఈ నెల 15 న ఆదివారం ఉదయం 10 గంటలకు సిద్దిపేట బైపాస్ రోడ్డులోని విపంచి కళా నిలలయంలో జరిగే ప్రజా మహాసభ కు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరా వాలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభ కు ముఖ్య అతిధి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరిష్ రావు, ప్రెస్ అకాడమి మాజీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి,కవి,గాయకులు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే,తెలంగాణ సాంస్కృతిక సారధి మాజీ చైర్మన్ రసమయి బాలకిషన్,గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి, గద్దర్ కుమారుడు జి.వి.సూర్యకిరణ్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొం టారని తెలిపారు. ఈ మహాసభ లో గద్దర్ రాసిన పుస్తకాలైన పాటల జీవకణం,తరగని గని, లష్కర్, అండర్ గ్రౌండ్ పుస్తకాలను అవిష్కరించను న్నామన్నారు.ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు, ప్రజా సంఘాలు దళిత, బహుజన సంఘాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు.



# చీపురుపల్లి గ్రామంలో భూ అక్రమాలు పై చర్యలు తీసుకోండి

- రెవిన్యూ సదస్సులో ఫిర్యాదు చేసిన వైకాపా నాయకుడు మాసవరపు అప్పారావు

✍ జయభేరి, పరవాడ:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెపెట్టిన భూ వివాదాలు పై గ్రామ గ్రామాన రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుంది.పరవాడ మండలంలో వాడ చీపురుపల్లి గ్రామంలో గురువారం జరిగిన రెవిన్యూ సదస్సులో గ్రామంలో పచ్చిమంలో ఉన్న కొన్ని సర్వే నెంబర్లుపై జరిగిన భూ ఆక్రమణలు పై ఫిర్యాదు చేస్తూ గ్రామ వైకాపా నాయకుడు మాసవరపు అప్పారావు ఎమ్మార్వో అంబేద్కర్ కు అర్జిని అందజేశారు. ఈ సందర్భంగా మాసవరపు అప్పారావు మాట్లాడుతూ జయభేరి ప్రతినిధితో మాట్లాడుతూ గ్రామంలో జరిగిన గెడ్డ వాగులు,చెరువులు,ప్రభుత్వ స్థలలో జరిగిన అక్రమాలు పై తొందరలోనే విచారణ చేపట్టి ఆక్రమణలు పై చర్యలు తీసుకొంటాము అని రెవిన్యూ అధికారులు తెలియజేసారు అని అన్నారు.

# ముగిసిన సబ్ జూనియర్ విలువిద్య పోటీలు

✍ జయభేరి, పరవాడ:



జిల్లా అర్చరీ సంఘం ఆధ్వర్యంలో సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు జరిగిన జిల్లా స్థాయి విలువిద్య పోటీలు సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో ఘనంగా ముగిసాయి.జిల్లా నలుమూలల నుండి సుమారు 30 మంది క్రీడాకారులు హాజరై ఈ ఎంపిక లో వారి ప్రతిభను చాటుకొన్నారు వీరిలో రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాలలో మెరుగైన ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈ నెల 23 నుండి 25 వరకు రాజమండ్రి లో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని విశాఖ జిల్లా ఆర్చరీ ప్రధాన కార్యదర్శి కె.నిశాంత్ తెలిపారు.ఈ పోటీలను నిర్వహించడం లో ముఖ్య పాత్ర పోషించిన కోచ్ లు కె. గోవింద్, వి. శివకుమార్ లను జిల్లా ఆర్చరి అధ్యక్షులు పి. సూర్య నారాయణ రెడ్డి,జిల్లా అర్చరీ సంఘ ఉపాధ్యక్షులు సత్యనారాయణ అభినందనలు తెలిపారు.

# భూ వివాదాల పరిష్కారానికె రెవెన్యూ సదస్సులు

- ముత్యాలమ్మపాలెం రెవిన్యూ సదస్సులో ఎమర్వో అంబేద్కర్

✍ జయభేరి, పరవాడ:



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూఅక్రమణలు, సరిహద్దు వివాదాలు, మ్యుటేషన్లు, భూరికార్డుల్లో మార్పుచేర్పుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి గ్రామ గ్రామాన రెవిన్యూ సధస్సులు నిర్వహిస్తుంది. మండలంలో రెవిన్యూ సదస్సు లో భాగంగా శుక్రవారం ముత్యాలమ్మపాలెం గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సధస్సులో గ్రామంలో ఉన్న భూ వివాదాలు పై భూ యజమానులు,రైతులు రెవిన్యూ అధికారులకి ఆర్జీలు ఇచ్చారు.

పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతకాయల సూజాత ముత్యాలు హాజరై ,రైతుల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అని అన్నారు.

ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ అంబేద్కర్, రెవెన్యూ అధికారులు, నాయుడుపాలెం సర్పంచ్ వరలక్ష్మి సీతారామయ్య, ముత్యాలమ్మ పాలెం ఎంపిటీసి అర్జిల్లి రవిదేవి, తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను, కూండ్రపు శ్రీరామమూర్తి, పప్పల మసేను, సూరాడ ఎర్రయ్యా, నాయకులు,రైతులు,ప్రజలు,పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు అక్రమాలు పై విచారణ చేపట్టండి

- నాయుడుపాలెం రెవిన్యూ సదస్సులో వినతిపత్రం అందజేసిన మత్స్యకార జేఏసీ అధ్యక్షుడు అర్జిల్లి అప్పలరాజు



✍ జయభేరి, పరవాడ:

అనకాపల్లి జిల్లా, పెందుర్తి నియోజకవర్గం,పరవాడ మండలం, చీపురుపల్లి తూర్పు రెవెన్యూ, ముత్యాలమ్మ పాలెం గ్రామ పంచాయితీలో ప్రభుత్వ భూములను, మంచినీటి బావులు,వాగులు,గెడ్డలు స్థలాలను మరియు మత్స్యకార అభివృద్ధి భవనాల స్థలాలను అలాగే ప్రభుత్వ భూములను భూకబ్జాదారుల నుండి పరిరక్షించాలని కోరుతూ, సర్వేనెంబర్లు:3112, 202, 3131, 3141, 327, 327, 2091, సర్వే నెంబర్ 332(1,2,3,1A,1B)లలో సమగ్ర విచారణ చేసి ప్రభుత్వం తరుపున రెవెన్యూ వారు బోర్డులను ఏర్పాటు చెయ్యాలని ఆంధ్రా మత్స్యకార జేఏసీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు అర్జిల్లి అప్పలరాజు నాయుడు పాలెం గ్రామ పంచాయితీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మండల ఎమ్ఆర్వో అంబేద్కర్కి వినతి పత్రం అందజేశారు.

# జాతీయ స్థాయి రైఫీల్ షూటింగ్ పోటీలకు సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు



✍ జయభేరి, పరవాడ:

సౌత్ జోన్ రైఫిల్ షూటింగ్ పోటీలలో ప్రతిభ కనబర్చిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు డిసెంబర్ 13 నుండి జనవరి 05 వ తారీకు వరకు ఢిల్లీ, భోపాల్ లో నేషనల్ రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ అఫ్ ఇండియా నిర్వహిస్తున్న 67 వ జాతీయ రైపిల్ షూటింగ్ పోటీలలో పాల్గొంచున్నారని పాఠశాల కోచ్ రామ్మోహన్ రావు తెలిపారు.

వీరిని అభినందనలు తెలిపుతూ సంస్కృతి గ్లోబల్ స్కూల్ సీఈఓ కె.నిశాంత్ జాతీయ స్థాయి లో కూడా రాణిచాలని ఆకాంక్షిచారు.

# సాఫ్ట్ వేరు ఉద్యోగిని ఆత్మహత్య

✍ జయభేరి, హైదరాబాద్:

ఆన్ లైన్ లో ఆర్డర్ చేసుకున్న విషం తాగి ఒక సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఆత్మహత్య చేసుకరుంది. మియాపూర్ లో భర్త వేధింపులు తట్టుకోలేక నాగలక్ష్మి ఆత్మహత్యచేసుకున్నట్లు సమాచారం. ఆమెకు ఐదు నెలల క్రితమే కాంట్రాక్టర్ మనోజ్ తో వివాహం అయింది. గత కొన్ని రోజులుగా ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆన్ లైన్ లో ఆర్డర్ చేసుకున్న విషం తాగి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లితండ్రులు భర్త పై పోలీసులకు ఫిర్యాదు చేసారు.




# వరంగల్ అభివృద్ధి పై తెలంగాణ సర్కార్ ఫోకస్

**జయభేరి, వరంగల్ , డిసెంబర్ 13:**

తెలంగాణలో రాజధాని హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం వరంగల్. అందుకే వరంగల్ అభివృద్ధిపై రేవంత్ ప్రభుత్వం దృష్టిపెట్టింది. తెలంగాణలో హైదరాబాద్ స్థాయిలో వేరే ఏ నగరం లేదు. ఆ స్థాయిలో అభివృద్ధి చెందే అవకాశం వరంగల్‌కే ఉండటంతో.. ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించి.. డెవలప్ చేస్తోంది. వరంగల్ నగరం అభివృద్ధి అయితే.. హైదరాబాద్‌పై ఒత్తడి తగ్గే అవకాశం ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒకరు అభిప్రాయపడ్డారు.

**అన్నివిధాలా అవకాశం..**

తెలంగాణలోని ఇతర జిల్లాలతో పోలిస్తే.. వరంగల్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది.

హైదరాబాద్‌తో పోటీపడే అవకాశం కేవలం వరంగల్‌కే ఉంది. ఇక్కడ ట్రైన్ కనెక్టివిటి కీలకంగా మారింది. సౌత్, నార్త్ ఇండియాను కలిపే మార్గం వరంగల్ నుంచే వెళ్తుంది. కాజీపేట జంక్షన్ మీదుగా ఢిల్లీ, ముంబయి వంటి నగరాలకు రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి.

**రోడ్లు..**

వరంగల్ నుంచి ఎక్కడికైనా వెళ్లేలా రోడ్ల కనెక్టివిటీ ఉంది. ముఖ్యంగా వరంగల్ నుంచి హైదరాబాద్‌కు ఇప్పుడు కేవలం 2 గంటల్లో చేరుకోవచ్చు. అటు ఏపీలోని విజయవాడ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు వరంగల్ నుంచి రోడ్డు మార్గాల ద్వారా త్వరగా చేరుకోవచ్చు. గత పదేళ్లలో ఊహించని స్థాయిలో రోడ్ల అభివృద్ధి జరిగింది. ఇది వరంగల్ నగర అభివృద్ధికి బాటలు వేస్తోంది.

**నీరు, వనరులు..**

చెరువులకు పెట్టింది పేరు వరంగల్ జిల్లా. ఇక్కడ కీలక ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉన్నాయి. కాబట్టి నీటి కొరత అనే మాట లేదు. ఇక భూములు కూడా భారీగా ఉందుబాటులో ఉన్నాయి. ఏదైనా కంపెనీలు పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చినా.. కీలకమైన భూమి, నీరు, కరెంట్ అందుబాటులో ఉన్నాయి. వరంగల్ నగరంలో ఏ స్థాయి వారైనా నివాసం ఉండటానికి అనుకూలంగా ఉంటుంది.

**ఎయిర్‌పోర్ట్..**

వరంగల్ నగరానికి రైలు, రోడ్డు మార్గాలు బలం అయితే.. ఎయిర్‌పోర్ట్ లేకపోవడం బలహీనంగా మారింది. అందుకే రేవంత్ సర్కారు మామునూరు విమానాశ్రయంపై ఫోకస్ పెట్టింది. దీన్ని మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఇటీవల మంత్రి పొంగులేటి.. ఎయిర్‌పోర్ట్ భూసేకరణపై ఆరా తీశారు. భూసేకరణ పూర్తయితే పనులు ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తే.. రైలు, రోడ్డు, విమాన మార్గాలు అందుబాటులో ఉంటాయి.

**ఏపీలో మాదిరిగా..**

పొరుగున ఉన్న ఏపీలో రాజధాని విషయంలో గందరగోళ పరిస్థితులు ఉన్నా తెలంగాణలో అటువంటి సమస్య లేదు. కానీ.. ఏపీలో పెద్ద నగరాలు ఉన్నాయి. ముఖ్యంగా విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు వంటి నగరాలు ఉన్నాయి. వాటిల్లో గుంటూరు మినహా.. అన్నిచోట్ల ఎయిర్‌పోర్ట్‌లు ఉన్నాయి. కానీ.. తెలంగాణలో పెద్ద నగరం అంటే కేవలం హైదరాబాద్ మాత్రమే ఉంది. వేరేచోట్ల ఎయిర్‌పోర్టులు కూడా లేవు. దీంతో సెకెండ్ క్యాపిటల్‌గా వరంగల్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.

**పొంగులేటి సమీక్ష..**

రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై తాజాగా ఆయన సమీక్ష నిర్వహించారు. ఇన్నర్, ఔటర్ రింగు రోడ్లు, భద్రకాళి చెరువు అభివృద్ధి, విమానాశ్రయ నిర్మాణం తదితర అంశాలపై ఆయన చర్చించారు.



# నకిలీ కరెన్సీ నోట్ల ముఠా అరెస్ట్

- ఆరుగురు నిందితుల అరెస్ట్
- వీరి వద్ద నుంచి రూ 57,25,000 స్వాదీనం


**జయభేరి, మెలియాపుట్టి:**

శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి లో నకిలీ కరెన్సీ నోట్ల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం టెక్కలి డీఎస్పీ డీఎస్ఆర్వీఎస్ఎన్ మూర్తి నిందితుల గురించి వివరాలు తెలుపుతూ మెలియాపుట్టి మండలానికి చెందిన తమ్మిరెడ్డి రవి అనే వ్యక్తి, మెలియాపుట్టి, పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన ఐదుగురు వ్యక్తులతో కలిసి దొంగనోట్లను ముద్రించారని తెలిపారు. ఆరుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.57,25,000 నకిలీ నోట్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

# మౌనికకు మద్దతుగా దిగనున్న అఖిల

**జయభేరి, కర్నూలు, డిసెంబర్ 13:**

మంచు కుటుంబంలో ఏర్పడిన వివాదాలు అది వారి కుటుంబ సమస్య నుంచి ఇంకా పెద్దగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే మోహన్ బాబు మనోజ్ భార్య భూమా మౌనికతో పాటు పిల్లలను ఈ విషయంలోకి తీసుకు వచ్చారు. అంతే కాదు మనోజ్, మౌనిక దంపతులకు అన్యాయం జరుగుతోందన్న అభిప్రాయం భూమా వర్గీయుల్లో ఏర్పడటం సహజమే. అందుకే భూమా వర్గం ఈ విషయంలో ఇన్వాల్వ్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. మంచు మనోజ్ భార్య భూమా మౌనిక ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ ఫ్యాక్షన్ నేపధ్యం ఉన్నది. భూమా నాగిరెడ్డి, భూమా శోభా నాగిరెడ్డి అంటే రాష్ట్రంలో పేరున్న నేతలు నాగిరెడ్డి అనారోగ్యంతో శోభానాగిరెడ్డి ప్రమాదంలో చనిపోవడంతో చిన్న వయసులోనే భూమా అఖిలప్రియ రాజకీయాల్లోకి రావాల్సివచ్చింది. తండ్రి ఉన్నప్పుడు తండ్రి చాటున రాజకీయం చేసినా తర్వాత తండ్రి వర్గాన్ని నడిపించడంలో సక్సెస్ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ భూవివాదంలో ఆమె కొంత మంది ప్రముఖుల్ని కిడ్నాప్ చేయించారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ కేసులో జైలుకు కూడా వెళ్లారు. అయితే భూమా అఖిలప్రియ ఎప్పుడూ తగ్గలేదు. తన తండ్రిని మరిపించే రాజకీయాలు చేస్తున్నారు. భూమా అఖిలప్రియ సోదరి మౌనిక. అఖిలప్రియ కోసం మౌనిక రాజకీయ ప్రచారం కూడా చేస్తారు.




ఇప్పుడు తన సోదరికి మెట్టినింట్లో అన్యాయం జరుగుతోందంటేఆమె ఖచ్చితంగా రంగంలోకి దిగుతారని అనుకోవచ్చు. ఇప్పటి వరకూ వారి ఫ్యామిలీ ఇష్యూను వారు పరిష్కరించకుంటారని.. తాము జోక్యం చేసుకుంటే ఇంకా ఎక్కువ సమస్యలు వస్తాయని సైలెంట్ ఉన్నారు. కొంత మంది భూమా వర్గీయుల్ని మాత్రం.. మనోజ్ ఇంటి వద్ద సెక్యూరిటీగా ఉండేందుకు పంపారని అంటున్నారు.

ఇప్పుడు వివాదం ముదరడంతో ఇక నేరుగా ఫ్యాక్షన్ స్టైల్లో మోహన్ బాబు ఫ్యామిలీతో భూమా వర్గం డీల్ చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మంచు మనోజ్ ఇప్పటికి తాము ఆత్మగౌరవ పోరాటం చేస్తున్నామని అంటున్నారు. తన భార్య, బిడ్డల రక్షణ కోసమే మాట్లాడుతున్నానని .. పోరాటం చేస్తున్నానని చెబుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఆయన నుంచి గెంటేశారు. ఈ సమయంలో ఆయన వెనక్కి తగ్గలేరు. తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యే అవకాశం ఉంది.తన భార్య తరపున పొలిటికల్.. ఫ్యాక్షన్ వర్గం పవర్‌ను వాడుకుంటే మోహన్ బాబు ఫ్యామిలికీ చాలా సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇలాంటి సమస్యలు ఉన్నాయన్న భయం పోలీసులకు ఆయన రాసిన లేఖలో స్పష్టమయిందని అనుకోవచ్చు. మొత్తంగా కుటుంబ గొడవలు ఫ్యాక్షన్ వైపు వెళ్తే మరింత సంచలనం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# రాజధాని అమరావతే.. చిక్కుముడులకు పరిష్కారం

**జయభేరి, విజయవాడ, డిసెంబర్ 13:**

ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణంలో సాంకేతికంగా ఉన్న చిక్కుముడులను కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తోంది. అమరావతి చుట్టూ అల్లుకున్న వివాదాలను పరిష్కరించేలా చర్యలు ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా అమరావతి మాత్రమే ఉంటుందని సుప్రీం కోర్టులో అఫిడవిట్ సమర్పించింది.అమరావతి నిర్మాణం చుట్టూ వైసీపీ ప్రభుత్వం సృష్టించిన న్యాయపరమైన వివాదాలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అమరావతి మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా పరిగణించడంతో పాటు రాష్ట్ర రాజధాని అమరావతిని కొనసాగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సుప్రీం కోర్టుకు వివరించింది. మూడు రాజధానుల నిర్ణయానికి వ్యతిరేకంగా ఏపీ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ జగన్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే గత ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలైంది. దీంతో వివాదాన్ని ముగించాలని ఎన్డీఏ భావిస్తోంది.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవిష్యత్తులో అమరావతికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కాగా రాజధానిని ఖరారు చేసేలా అడుగులు వేస్తున్నారు. సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న వివాదాన్ని పరిష్కరించిన తర్వాత రాజధానిని సాధికారికంగా ప్రకటించేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది.రాజధాని మాస్టర్ ప్లాన్ అమలు చేయడంతో పాటు భూసమీకరణలో నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు చట్టపరంగా నెరవేర్చాల్సిన హామీ ప్రకారం అమరావతిని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. రాష్ట్రప్రభుత్వ వైఖరితో గత ప్రభుత్వ దాఖలు చేసిన పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.రాజధాని నిర్మాణంతో పాటు రాజధాని ప్రాంత అభివృద్ధి. భూములిచ్చిన రైతులకు భాగంగా అభివృద్ధి చేసిన ప్లాట్లను అన్ని రకాల మౌలిక వసతులతో మూడేళ్లలో పూర్తి చేస్తామని సుప్రీం కోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏపీ రాజధాని విషయంలో వైసీపీ ప్రభుత్వ నిర్ణయంపై ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుతోపాటు, సుప్రీంకోర్టు జారీ చేసే ఆదేశాలకు కట్టుబడి ఉంటామని పేర్కొంది. రాజధాని విషయంలో నెలకొన్న సందిగ్ధతకు ముగింపు పలికేలా, ఇప్పటికే జరిగిన జాప్యం, నష్టాన్ని, రైతులు, రాష్ట్రప్రజల న్యాయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కోర్టు ముందున్న స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణ ముగించాలని కోరింది.అమరావతి రాజధాని అంశానికి సంబంధించిన కేసుల విచారణ గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పేరిట రాష్ట్రప్రభుత్వం 16 పేజీల అఫిడవిట్ దాఖలు చేసింది. సచివాలయం కోసం శాశ్వత భవనాలు సిద్ధమైన తరువాత ప్రస్తుతం ఉన్న భవనాలను ఇతర అవసరాల కోసం వినియోగిస్తామని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. హైకోర్టు న్యాయ మూర్తులు, మంత్రులు, అఖిలభారత సర్వీస్ అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నివాసాల కోసం 201819లోనే భవన నిర్మాణాలు ప్రారంభమయ్యాయని సీఎస్ వివరించారు.




**ఏపీ ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో ఏముందంటే..**

ఏపీ ప్రభుత్వం 2014లో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి అధారిటీ చట్టాన్ని చేసి ఏపీసీఆర్డీఏని ఏర్పాటు చేసింది. గవర్నర్ ఆమోదముద్రతో ఆ చట్టాన్ని 2014 డిసెంబర్ 30న గెజిట్లో ప్రచురించారు.

విజయవాడ, గుంటూరు నగరాల మధ్య కృష్ణా నదివెంబడి ఉన్న 24 రెవెన్యూ గ్రామాల్లో 53,748 ఎకరాల విస్తీర్ణాన్ని రాజధాని నగర ప్రాంతంగా గుర్తించి 2014 డిసెంబర్ 30న జీఓ ఎంఎస్ నం.254ను విడుదల చేశారు. సీఆర్డీఏ చట్టంలోని సెక్షన్ 3(3)ప్రకారం మొత్తం 122 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని రాజధాని ప్రాంతంగా గర్తించారు. ఆ తర్వాత 2015 జూన్ 9న విడుదల చేసిన జీఓ ఎంఎస్ నెం. 141లో రాజధాని ప్రాంతాన్ని 122 చ.కి.మీ.కి బదులుగా 217 చ.కి.మీలుగా సవరించారు. అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్ చట్టంలోని సెక్షన్ 39 ప్రకారం 2016 ఫిబ్రవరి 23న ప్రచురించింది.

మాస్టర్ ప్లాన్‌లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కొన్ని హామీలు ఇచ్చింది. అమరావతిని కేవలం ప్రభుత్వ పరిపాలనా నగరంగానే కాకుండా ఆర్థిక కూడలిగా తీర్చి దిద్దుతామని రైతులకు హామీ ఇచ్చింది. అమరావతిలో కనీసం లక్ష నుంచి 1.5 లక్షల మంది నివసించేలా ఒక్కోటి వెయ్యి ఎకరాల్లో 27 టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామని ప్రణాళికలో పేర్కొన్నారు. ప్రతి టౌన్ షిప్ 250 ఎకరాల చొప్పున నాలుగు భాగాలుగా విభజించి అక్కడ నివాస ప్రాంతాలకు నడిచి వెళ్లేంత దూరంలో ప్రాథమిక పాఠశాల, షాపింగ్ ఉండేలా చూస్తామని వివరించారు. కృష్ణానదికి అభిముఖంగా సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసి, అక్కడ అన్ని ముఖ్యమైన కార్పొరేట్, ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్ ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించాలని నిర్ణయించింది. 2016 ఫిబ్రవరి 23న ప్రకటించిన మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రాష్ట్రప్రభుత్వం అమరావతిని అభివృద్ధి చేస్తుందని నవ నగరాల ఇతివృత్తంతో దశల వారీగా 2050 వరకు ఈ ప్రక్రియ సాగుతుందని సీఎస్ అఫిడవిట్‌లో వివరించారు. భవిష్యత్తులో ఎదురయ్యే అవసరాలు, అవకాశాలపై ఆధారపడి ఈ ప్రక్రియ కొనసాగుతుందని సుప్రీంకోర్టు ఇచ్చే తదుపరి ఆదేశాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంటుందని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో న్యాయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కోర్టు ముందున్న ఎస్ఎల్పిపై విచారణ ముగించాలని కోరింది. ఈ పిటిషన్‌పై నేడు చీఫ్ జస్టిస్ విచారణ జరపనున్నారు.



# ప్రతి ఒక్కరు అంజనేయ స్వామీ అనుగ్రహం పొందాలి

- దేవరకొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో ఆంజనేయ స్వాముల ఇరుముడి సందర్భంగా మహా అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం స్వాములను కౌన్సిలర్ అంజి గౌడ్ సన్మానించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి లోకేష్,విజయ్,వెంకట్ ,అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలంలోని తాటికొల్ గ్రామం నుండి కొమ్మేపల్లి (వయా గొల్ల పల్లి) వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమం,అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రోడ్డు సరిగా లేక ప్రయాణానికి ఆయా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు అని అన్నారు.పనులలో నాణ్యత లోపాలు జరగకుండా నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న కలను నెరవేర్చిన ఎమ్మెల్యే బాలు నాయక్ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ముఖ్యంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి అరుణ సురేష్ గౌడ్, మాజి ఎంపీపీ జాని యాదవ్, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి బాల నారాయణగౌడ్ ,మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,సీనియర్ నాయకులు తిప్పర్తి రూక్మా రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, ఎంపీడీఓ డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ఆమోదం..

## కేటీఆర్ అరెస్ట్ కు లైన్ క్లియర్...?



**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 13:**

తెలంగాణలో అధికారం పోయి బీఆర్ఎస్ ఏడాది గడిచింది. కాకపోతే తొలి ఏడాది ఆ పార్టీకి ఎలాంటి చిక్కులు రాలేదు. అసలు సమస్యలు రెండు లేదా మూడో ఏడాదిలో ఉంటాయని అంటున్నారు కొందరు నేతలు. ఎందుకుంటే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి ఆరోపణలపై విచారణ జరుగుతోంది.మిగతా కేసు విషయం కాసేపు పక్కనబెడితే, ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ అడ్డంగా ఇరుక్కున్నారన్నది అధికార పార్టీ నేతల మాట. లేటెస్ట్‌గా కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు గవర్నర్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టు పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం సాగుతోంది.ప్రభుత్వం పంపిన దస్త్రానికి రెండు రోజుల కిందట గవర్నర్ ఆమోద ముద్ర వేశారట. దీంతో కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు మార్గం సుగమమైంది. కేటీఆర్‌తోపాటు అప్పటి పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఇందులో ఇరుక్కునే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయటఅసలేం కేసు వ్యవహారం ఏంటి? బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహించారు. దీనికి సంబంధించి నిధుల అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి గానీ, ఆర్బీఐ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఓ విదేశీ కంపెనీకి అప్పటి ప్రభుత్వం నిధులు చెల్లించింది.దాదాపు 46 కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించింది అప్పటి మున్సిపల్ శాఖ. అయితే చెల్లింపుల్లో ఇటు హెచ్ఎండీఏ బోర్డు నుంచి అనుమతి పొందలేదు. అలాగే అప్పటికే కేసీఆర్ కేబినెట్ లో ప్రస్తావించలేదు. ఒక విదేశీ సంస్థకు నిధులు ఇవ్వాలంటే ఆర్బీఐ నుంచి ఖచ్చితంగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.ఆ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చేసింది అప్పటి కేసీఆర్ సర్కార్. కొత్తగా వచ్చిన రేవంత్ సర్కార్ దీనిపై ఫోకస్ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో అక్టోబరులో ఏసీబీ.. ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం జరిగిపోయింది. గవర్నర్‌ను రేవంత్ సర్కార్ సంప్రదించడం జరిగిపోయింది. లేటెస్ట్‌గా గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు అంతర్గత సమాచారం. రేపో మాపో ఆ కేసు స్పీడ్ అందుకోనుంది. మొత్తానికి రాబోయే రోజుల్లో కేటీఆర్‌కు ఇబ్బందులు తప్పవన్నమాట.

# మూవీభేరి

## రెజీనా కసాండ్రా బర్త్ డే స్పెషల్..

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా నటిస్తోన్న చిత్రం జాట్. టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఎస్‌డీజీఎంగా రాబోతున్న ఈ చిత్రానని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో రెజీనా కసాండ్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఇవాళ పుట్టినరోజు జరుపుకుంటున్న రెజీనాకు శుభాకాంక్షలు తెలియజేశారు మేకర్స్. ఆకుపచ్చ ఫ్లోరల్ డిజైన్ చీరలో చిరునవ్వులు చిందిస్తున్న రెజీనాలుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే మాస్ ఫీస్ట్ లోడింగ్ అంటూ లాంచ్ చేసిన టీజర్ స్టన్నింగ్ యాక్షన్ పార్ట్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఈ చిత్రంలో బీటౌన్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా విలన్‌గా నటిస్తున్నాడు. ఈ చిత్రానికి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ సినిమాకు రిషి పంజాబి సినిమాటోగ్రాఫర్ కాగా.. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్. ఈ సినిమాతో గోపీచంద్ మలినేని బీటౌన్ డెబ్యూ ఇస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.





## సూర్యతో జోడీగా..

దక్షిణాది చిత్రసీమలో త్రిష హవా నడుస్తోంది. ప్రస్తుతం ఈ భామ ఏడు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. 'పొన్నియన్ సెల్వన్' సిరీస్ చిత్రాల భారీ సక్సెస్‌తో త్రిష దశ మారిపోయింది. వరుసగా అగ్ర హీరోల చిత్రాలను అంగీకరిస్తూ బిజీబిజీగా మారింది. తాజాగా ఈ భామ అగ్ర హీరో సూర్య 45వ చిత్రంలో కథానాయికగా ఖరారైంది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. సూర్య నటిస్తున్న 45వ చిత్రం ఇటీవలే ప్రారంభమైంది. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ద్వితీయార్థంలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సూర్యత్రిష జోడీ విజయవంతమైన చిత్రాల్లో నటించారు. సుదీర్ఘ విరామం తర్వాత వీరు కలిసి నటిస్తుండటం విశేషం. త్రిష ప్రస్తుతం విశ్వంభర, థగ్‌లైఫ్, బ్యాడ్ అండ్ అగ్లీ వంటి భారీ చిత్రాల్లో నటిస్తున్నది.

## ఓటీటీలోకి వచ్చేసిన విశ్వక్‌సేన్ 'మెకానిక్ రాకీ'

టాలీవుడ్ ఇండస్ట్రీలో యూత్‌లో మంచి క్రేజ్ ఉన్న కథానాయకుడు విశ్వక్‌సేన్. ఆయన సినిమా వస్తుందంటే అంచనాలు సర్వసాధారణం. అయితే రీసెంట్‌గా విశ్వక్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం 'మెకానిక్ రాకీ'. రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలుగా నటించారు. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ యాక్షన్ కామెడీ ఫిల్మ్ యూత్‌ను ఆకట్టుకుంది. ఇప్పుడు తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది ఈ చిత్రం. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది.
ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బీటెక్‌ని మధ్యలోనే ఆపేసి తండ్రి రామకృష్ణ(నరేష్ వీకే) నడుపుతున్న గ్యారేజీలోనే మెకానిక్‌గా సెటిల్ అవుతాడు నగుమోము రాకేష్ అలియాస్ రాకీ(విశ్వక్‌సేన్). కార్లను బాగుచెయ్యడంతోపాటు, డ్రైవింగ్ కూడా నేర్పుతుంటాడు. ఓ రోజు రాకీ స్కూల్లో డ్రైవింగ్ నేర్చుకోవడానికి మాయ(శ్రద్ధా శ్రీనాథ్) అనే అమ్మాయి వస్తుంది. ఆ అమ్మాయికి డ్రైవింగ్ నేర్పే క్రమంలో ఇద్దరు ఫ్రెండ్స్ అవుతారు. తాను బీటెక్ మధ్యలో ఎందుకు మానేసింది... కాలేజ్‌లో తన స్నేహితుడు చెల్లెలు ప్రియ(మీనాక్షి చౌదరి)తో తన ప్రేమకథ.. ఇవన్నీ చెప్పడం మొదలుపెడతాడు రాకీ. అసలు ప్రియకు తనెందుకు దూరమయ్యాడు? వీరిద్దరూ విడిపోవడంలో తన స్నేహితుడి పాత్ర ఏంటి? ప్రియ కోసం రాకీ చేసిన సాహసం ఏంటి? అసలు మాయ ఎవరు? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com